


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 71 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా గురువారం 22 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 71 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, THU 22 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఉక్కు, పర్యాటకం, ఏఐ.. ఏపీకి పెట్టుబడుల ప్రవాహం..

## దావోస్ లో చంద్రబాబు విజయయాత్ర!

- దావోస్ లో సీఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ కీలక భేటీ
- అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ఫిబ్రవరి 15 తర్వాత శంకుస్థాపన చేయాలని నిర్ణయం
- రాష్ట్రంలో హోటల్, పర్యాటక రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు
- ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ముందుకు రావాలని కాలిబో సంస్థకు ఆహ్వానం




పెన్ పవర్ డెస్క్:ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తలమునకలై ఉన్నారు. దావోస్ పర్యటన మూడో రోజున ఆయన ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడమే లక్ష్యంగా జరిపిన ఈ చర్చలు ఫలవంతమయ్యాయి. ముఖ్యంగా ఉక్కు, పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కీలక రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం అయింది.

**అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ముహూర్తం ఖరారు**

దావోస్ లోని ఏపీ లాంజ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్ సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నిర్మించ తలపెట్టిన భారీ ఉక్కు కర్మాగారం పురోగతిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూసేకరణ వంటి అంశాలపై లక్ష్మీ మిట్టల్ సమక్షంలోనే సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా

- మిగతా2లో

## మున్సి'పోల్స్' బరిలో మరో 3 పార్టీలు..!

### పోటీకి సై అంటున్న టీడీపీ, జనసేన, జాగృతి



- కామన్ సింబల్తో పోటీకి కవిత కసరత్తు
- పోటీకి సిద్ధమంటున్న తెలుగుదేశం పార్టీ
- బరిలోకి దిగనున్న జనసేన
- ఒంటరి పోరుకు గిరిగీసుకున్న బీజేపీ టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తాయా?
- రాష్ట్రంలో మారనున్న రాజకీయ సమీకరణాలు

హైదరాబాద్:పెన్ పవర్ ఈ సారి మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. చాలా కాలంగా పోటీకి దూరంగా ఉన్న ఏపీ పార్టీలు తెలంగాణలోకి దూసుకొస్తున్నాయి. వీటికి కవిత పెట్టబోయే కొత్త పార్టీ తోడవుతోంది. అప్పటి వరకు పార్టీ గుర్తు ఫైనల్ కాకుంటే ఇక్కడ పెద్దగా ప్రచారం లేని పార్టీల కామన్ సింబల్పై తమ అనుకూలురను రంగంలోకి దించేందుకు మాజీ ఎమ్మెల్సీ కవిత సిద్ధమవుతున్నారు. ఈ మేరకు యువకులు, మహిళలకు అవకాశం కల్పిస్తామని, అవసరమైతే తాను కూడా వచ్చి ప్రచారం చేస్తానని ఆమె ప్రకటించారు. ఇదిలా ఉండగా 2018 ఎన్ని కల తర్వాత తెలంగాణలో పోటీ చేయని తెలుగుదేశం పార్టీ ఈ సారి

- మిగతా2లో



## ఐరోపా సరైన దిశలో వెళ్లడం లేదు

### దావోస్ వేదికగా డొనాల్డ్ ట్రంప్

- ఐరోపాలో వలసలపై నియంత్రణ లేదన్న ట్రంప్
- తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో సాగుతుందన్న ట్రంప్
- దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసినట్లు వెల్లడి

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!

- స్పీకర్ల మహాసభలో అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు
- 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాలన్న అయ్యన్న
- సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీ ఎమ్మెల్యేలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలకు

- మిగతా2లో

## అమరావతికి చట్టబద్ధత... పార్లమెంట్ లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం
- హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో కీలక పరిణామం
- వివిధ మంత్రిత్వ శాఖల అభిప్రాయాలను సేకరిస్తున్న హోంశాఖ
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణకు సన్నాహాలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించిన బిల్లును రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ చర్యతో రాజధానిపై ఉన్న అనిశ్చితికి తెరపడనుంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగింది. 2024 జూన్ 2తో ఆ గడువు

- మిగతా2లో






## ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం

### దావోస్‌లో వ్యాపార దిగ్గజాలతో లోకేశ్ చర్చలు

- దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి లోకేశ్ బిజీబిజీ
- విశాఖలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు జెరోధాకు ప్రతిపాదన
- గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాలపై జపాన్ సంస్థ 'జెరా'తో కీలక చర్చలు
- విశాఖలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని స్కేల్ ఏఐకి ఆహ్వానం
- ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన గ్లోబల్ కంపెనీలు

- మిగతా2లో

## మాపై భారీగా పన్నులేయండి

### 400 మంది సంపన్నుల డిమాండ్



- టైమ్ టు విన్ పేరిట సంతకాలు చేసి బహిరంగ లేఖ విడుదల
- సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం పెరుగుతోందని ఆందోళన
- ప్రపంచంలో అసలు సిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కోరుకుంటున్నామని వెల్లడి

- మిగతా2లో

## ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీం కోర్టులో నిరాశ



- రెగ్యులర్ బెయిల్ కోసం సుప్రీంను ఆశ్రయించిన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప
- రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు
- ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచన

- మిగతా2లో

## రికార్డు స్థాయిలో రూపాయి పతనం

- డాలర్‌తో పోలిస్తే రికార్డు కనిష్ఠానికి పడిపోయిన రూపాయి
- ఒక దశలో 91.74 స్థాయికి చేరిన మారకం విలువ
- బంగారం, వెండి దిగుమతులు పెరగడం ఒక కారణం
- దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల తరలింపు ప్రభావం
- అంతర్జాతీయ వాణిజ్య యుద్ధ భయాలు కూడా పతనానికి మరో కారణం

- మిగతా2లో



# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన...

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 21
ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు మరియు నరసరావుపేట ఇంచార్జ్ జనాబ్ సయ్యద్ జిలానీ తో హెలిప్యాడ్ ప్రాంగణం పరిశీలించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు అలాగే ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొనునున్న పవన్ కళ్యాణ్ పూజ కార్యక్రమం గురుంచి శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవాలయం ఈవో తో చర్చించడం జరిగింది..
ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట తోట రాజా రమేష్, ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు,జిల్లా నాయకులు ఆనంద్,బెల్లంకొండ అనిల్, నక్కల వంశీ, మండలనేని చరణ్ తేజ్,సతీష్,హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు...



పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# తండ్రికి తగ్గ తనయుడు గ్రంధి కాంతారావు జన్మదిన వేడుకలు..



పెన్ పవర్,గుంటూరు, జనవరి, 21:
క్రేన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత, సేవా తత్పరులు, ఆధ్యాత్మిక వేత్త అయిన గ్రంధి కాంతారావు జన్మదినం సందర్భంగా పలు రంగాల ప్రముఖులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.వ్యాపార రంగంలో నిబద్ధత, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ, క్రేన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌ను విశిష్టమైన స్థాయికి తీసుకెళ్లిన కాంతారావు తండ్రికి తగ్గ తనయుడిగా తనదైన ముద్ర వేసుకున్నారు. సామాజిక బాధ్యతను ముఖ్యంగా భావిస్తూ, పేదల సంక్షేమం, సేవా కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఆధ్యాత్మిక చింతనతో జీవనాన్ని మలుచుకుంటూ, వ్యాపారంతో పాటు సేవా మార్గాన్ని సమన్వయం చేయడంలో కాంతారావు పాత్ర ప్రశంసనీయం అని పలువురు అభిప్రాయపడ్డారు. ఆయన సేవా సంకల్పం మరింత విస్తరించి, సమాజానికి ఇంకా ఎక్కువగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, మరిన్ని విజయాలు సాధిస్తూ, వ్యాపార-సామాజిక రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు...



# పెమ్మసాని ని కలిసిన జిఎంసి కమిషనర్ మయూర్ అశోక్...

బపెన్ పవర్,గుంటూరు, జనవరి, 21: నగర కార్పొరేషన్ కమిషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన కే. మయూర్ అశోక్ బుధవారం నాడు గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో కీలకమని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.గుంటూరు నగర అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పెమ్మసాని భరోసా ఇచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని తెలిపారు.ఈ మర్యాదపూర్వక సమావేశం గుంటూరు నగర అభివృద్ధికి మరింత ఊతమివ్వనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# సమాజంలో శాంతిభద్రతలు కాపాడటానికి ప్రతి ఒక్కరు సహకరించాలి..



పెన్ పవర్, గుంటూరు, జనవరి, 21.
భారతీయ జనతాపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ నేతృత్వంలో ఇన్స్పెక్టర్ జనరల్ సర్వ శ్రేష్ట త్రిపాఠి ని మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువాతో సత్కరించి మొక్కనిచ్చి అభినందనలు తెలియజేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలు కాపాడటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని వ్యక్తిత్వ వికాసం పెంచుకుంటూ బాధ్యతయుతంగా సద్వర్తనతతో జీవించాలి అని ఆయన అన్నారు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలందరూ సంఘటితంగా ఉండి కుటుంబ కలహాలు, భూకబ్జాలు జరగకుండా మంచి నడవడికతో ప్రభుత్వానికి పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఇది ప్రజల సమిష్టి బాధ్యత అని ఆయన అన్నారు ఈసందర్భంగా వారు అందిస్తున్న సేవలకు నాయకులు ధన్యవాదములు తెలియజేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు స్పైసెస్ బోర్డ్ డైరెక్టర్ కొత్తూరి వెంకట సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ బిజెపి రాష్ట్ర నాయకులు పాలపాటి రవికుమార్, జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి, జనసేన నాయకులు పుల్లాభట్ల ఫణి కుమార్ శర్మ, మోటివేషనల్ స్పీకర్ కొమ్మమూరు శ్రీధర్ బాబు, ఘంటసాల వీరకుమార్ తదితరులు ఐజి ని కలిసిన వారిలో ఉన్నారు

# వైకాపా చేసే దుష్ప్రచారాలకు అస్కార్ అవార్డు ఇవ్వాలి

**నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి.బెల్లంకొండ గ్రామ సర్పంచ్ గడ్డి పర్తి నాగేశ్వరరావు సముద్రం-రాజకీయ" మైలేజీ కోసం ఆక్రందనం!**

బెల్లంకొండ జనవరి 21 పెన్ పవర్ రాజకీయాల్లో నటనకు . దుష్ప్రచారాలకు ఆస్కార్ అవార్డులు ఇస్తే, మన వైకాపా నాయకులకే అన్ని అవార్డులు దక్కుతాయి. అని పెదకూరపాడు నియోజకవర్గ ఎస్ సి నాయకుడు గడ్డిపతి నాగేశ్వరరావు సముద్రం పేర్కొన్నారు.ఎలూరు జిల్లా గుడివాకులంక ఎంపీటీసీ మోరు సాల్మన్ రాజు ఆత్మహత్య చేసుకున్నప్పుడు రాని కన్నీళ్లు, ఇప్పుడు పల్నాడులో మందా సల్మాన్ మరణంపై వరదలై పారుతున్నాయి. అంటే ఇది కేవలం వైసీపీ చేసే కబడ్డీ ప్రేమ కాదా అని పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలను గమనిస్తే వైకాపా "డబుల్ స్టాండర్డ్స్" పీక్స్‌లో కనిపిస్తున్నాయని అన్నారు.సొంత పార్టీ నేతలే బలి తీసుకుంటే.. ఎందుకు నోరు మెదపలేదు?
గుర్తుందా? 2022లో ఎంపీటీసీ మోరు సాల్మన్ రాజు ఒక సెల్ఫీ వీడియో రికార్డ్ చేసి ఆత్మహత్య చేసుకున్నారు. అందులో ఆయన ఏం చెప్పారు?నేను వైకాపా కోసం 10 లక్షలు ఖర్చు చేశాను. రక్తం ధారపోశాను.. కానీ నా సొంత పార్టీ నాయకులే నా చేపల చెరువులను లాక్కొని, నన్ను వేధిస్తున్నారు.తన చావుకు కారణం వైకాపా నాయకులే అని పేర్లతో సహా మొత్తుకున్నారు.మరి అప్పుడు ఎక్కడకు వెళ్లాయి మీ పరామర్శలు? అప్పుడు ఎందుకు మీ అధినేత ఫోన్ కాల్స్ చేయలేదు? సొంత పార్టీ నాయకుల వేధింపుల వల్ల ఒక దళిత ఎంపీటీసీ ప్రాణం తీసుకుంటే, ఆ కుటుంబానికి కనీసం ఆర్థిక సాయం కూడా చేయని "మానవత్వం" మీది. అప్పుడు మీ నోట్లో వెలక్కాయ పచేశారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మందా సల్మాన్ విషయంలో ఈ 'పెదబొబ్బలు' ఎందుకు?పల్నాడులో మందా సల్మాన్ చనిపోతే, దానికి రాజకీయ రంగు పూసి పబ్బం గడుపుకోవాలని చూడటం సిగ్గుమాలిన చర్యని అన్నారు .వ్యక్తిగత కక్షల వల్ల లేదా ఇతర ఆధిపత్య కారణాల వల్ల జరిగే



ఘటనలను కూడా .రాజకీయ హత్యలు.అని ముద్ర వేసి రచ్చ చేయడం.లేనిది ఉన్నట్టు ఉన్నది లేనట్టు చూపించడం మీ పార్టీ నైజం. పేర్కొన్నారు.ఎలూరులో సాల్మన్ రాజు ప్రాణం పోవడానికి మీ నాయకులే కారణమైనప్పుడు లేని 'దళిత ప్రేమ', ఇప్పుడు పల్నాడులో అకస్మాత్తుగా ఊడిపడిందా అని ప్రశ్నించారు.అప్పుడు ఆ కుటుంబాన్ని గాలికొదిలేసి, ఇప్పుడు మాత్రం ఫోన్ కాల్స్, కే లక్షల ఎక్స్‌గ్రేషియాలు అంటూ ఫోజులు కొడుతున్నారు.

**ప్రజలు అంత అమాయకులు కాదు!**

సొంత పార్టీ నాయకుల వేధింపులు భరించలేక సల్మాన్ రాజు చనిపోతే ఆయన కుటుంబాన్ని పట్టించుకోని మీరు, ఈరోజు శవ రాజకీయాలు చేయడం హాస్యాస్పదం.వైకాపా నీతి: మా నాయకులు మీ ప్రాణాలు తీస్తే అది 'వ్యక్తిగత సమస్య'.. పక్క పార్టీ మీద నెట్టే అవకాశం ఉంటే అది 'ప్రజాస్వామ్య హత్య.ఇకనైనా ఈ ద్వంద్వ వైఖరిని మానుకుంటే బాగుంటుంది. అప్పుడు చనిపోయిన సల్మాన్ రాజుకు రాని న్యాయం, ఇప్పుడు మీరు అడుగుతున్న న్యాయం.. రెండూ కేవలం మీ రాజకీయ స్వార్థానికే అని జనం అర్థం చేసుకుంటున్నారు. మీరు ఎన్ని కుయత్తులు పడిన ఈ రాష్ట్రంలోని ప్రజలు వైకాపా పార్టీని నాయకులని నమ్మే పరిస్థితి లేదని గుర్తు చేశారు.

# పదిరోజుల పాటూ నిరంతరం శ్రమించిన జిల్లా యంత్రంగానికి, అధికారులకు అభినందనలు...ఆళ్ళ హరి..

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 21
అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ సరస్ మేళా విజయవంతం అవ్వటానికి నిరంతరం శ్రమించిన కలెక్టర్ తమీమ్ అన్సారియాను బుధవారం సన్మానించిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..మహిళా పారిశ్రామిక వేత్తలకు మార్కెటింగ్ కల్పించాలనే మహోన్నతమైన లక్ష్యంతో కేంద్రమంత్రి వర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో ఏర్పాటు చేసిన సరస్ మేళా మహిళా శక్తికి ప్రతిరూపంగా నిలిచిందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సరస్ మేళా విజయవంతం అవ్వటంలో కీలకపాత్ర వహించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని జనసేన పార్టీ పత్తిపాడు ఇంచార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావుతో కలిసి అయన బుధవారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియాకి అంతర్ముఖం పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చారు. సుమారు 350 దుకాణాల సముదాయంతో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళా పారిశ్రామిక వేత్తలతో పది రోజుల పాటు సాగిన సరస్ మేళాలో ఎటువంటి చిన్నపాటి ఆటంకం కూడా కలగకుండా కలెక్టర్ తమీమ్ అన్సారియా నిరంతరం పర్యవేక్షించటం అభినందనీయమన్నారు. ఉదయం , సాయంత్రం సరస్ మేళా ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలిస్తూ విద్యుత్ శాఖా , అగ్నిమాపక , శానిటేషన్ సిబ్బందిని ఎప్పటికప్పుడు అలర్ట్ చేయటంతో ప్రజలకు , వ్యాపారులకు ఎక్కడ చిన్నపాటి ఇబ్బంది కలగకుండా కలెక్టర్ చూసారని కొనియాడారు. సుమారు 14 లక్షల మంది ప్రజలు సంక్రాంతి పండుగను సరస్ మేళాలోనే జరుపుకున్నారని , ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలకు మరచిపోలేని అనుభూతినిచ్చాయన్నారు. జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ , కమీషనర్ పులి శ్రీనివాస్ , జేసీ అశు తోష్ శ్రీ వాత్సవ , డీఆర్వో ఖాజావలి , డీ ఆర్ డీ ఏ ఇంచార్జ్ పీడీ విజయలక్ష్మితో జిల్లా యంత్రాంగం, అధికారులు గుంటూరు పరిసర ప్రాంతాల ప్రజలకు మరచిపోలేని సంక్రాతి పండుగ శోభను అందించ్చారని ఆళ్ళ హరి కొనియాడారు. జనసేన పత్తిపాడు ఇంచార్జ్ కొర్రపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు , గళ్ళా మాధవి , నసీర్ అహ్మద్ లు సరస్ మేళా విజయానికి ఎంతో కృషి చేసారన్నారు. మినీ భారత్ గా సాగిన సరస్ మేళాను ప్రజలెప్పటికి మరచిపోలేరన్నారు. ప్రతీ సంవత్సరం సరస్ మేళా నిర్వహించేలా పెమ్మసాని చంద్రశేఖర్ , శాసనసభ్యులు చొరవ తీసుకోవాలని కొర్రపాటి నాగేశ్వరావు కోరారు. కలెక్టర్ తమీమ్ అన్సారియాని కలిసిన వారిలో జనసేన పార్టీ 20 వ డివిజన్ అధ్యక్షులు కొలసాని బాలకృష్ణ , కోటంశెట్టి బాలు , షేక్ సాధిక్ , పత్తిపాడు నాయకులు సునీల్ తదితరులున్నారు



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పంటల మార్పిడి పై రైతులు మక్కువ చూపాలి

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 21:
ప్రతి రైతు పంటల మార్పిడి పట్ల మక్కువ చూపాలని రేపల్లె(ఏడిఏ)సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని పెదపులివర్రు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ)వారి సౌజన్యంతో రైతు-శాస్త్రవేత్తల చర్చా గోష్టి కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యాక్రమాని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడిఏ లక్ష్మి మాట్లాడుతూ రైతు మరియు శాస్త్రవేత్తల మధ్య అనుసంధానానికి వ్యవసాయం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు.నాణ్యమైన వ్యవసాయ పద్ధతులను ప్రయోగ శాల స్థాయి నుంచి పంట పొలాల వద్దకు తీసుకు వచ్చే దిశగా చేసిన ప్రయత్నమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు.రబీ సీజన్లో ప్రధాన పంట అయిన మొక్క జొన్న యొక్క యాజమాన్య పద్ధతులును రైతులకు వివరించారు.సాగులో మెళకువలను ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతం వారు అవలంబించి లాభ పడే విధంగా రైతులకు ఎక్స్పోజర్ విజిట్ లకు తీసుకు వెళు న్నట్టు తెలిపారు. మొక్కజొన్న పంటలో యూరియా వాడకాన్ని తగ్గించటం మీద దృష్టి సారించాలని రైతులను ఆమె కోరారు.పొటాష్ ఎరువులను ఫోలియర్ స్ప్రే చేసుకోవటం ద్వారా పంటకి రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఆ విధంగా పురుగుమందుల వాడకం తగ్గించు కోవచ్చునని రైతులకు సూచించారు.మొక్క జొన్న పంటలో పంటని ఆశించి తీవ్ర నష్టం కలుగజేసే కత్తెర పురుగు యాజమాన్య పద్ధతులు వివరించారు.ఆపై రైతులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. తరువాత బాపట్ల జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటరు కె. అచ్యుత రాజు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు మరియు పురుగు మందుల వాడకం తగ్గించాలని సూచించారు. మొక్కజొన్న మరియు వరి పంటల్లో నూతన వంగడాలు గురించి చర్చించారు.రైతులు ఒకే రకం పంట కాకుండా



పంట మార్పిడి చేసుకోవటం వల్ల నేల సారవంతం అవుతుంది అని మరియు పురుగుల ఉధృతి తగ్గుతుందని వివరించారు.రైతుల సందేహాలకి సమాధానమిచ్చారు. రైతులు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేసి పర్యావరణ పరిరక్షణ లో భాగం కావాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏ ఇ ఓ లు లక్ష్మీ ప్రసన్న, అఖిల,విహెచ్ ఏ గోపిరాజు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం..

## -ఎమ్మెల్యే గళ్ళా మాధవి..

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 21
తిరుపతి కలెక్టరేట్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాల్య వివాహాలను నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్తి ప్రచార రథం ను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మహిళా, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ సభ్యులు & గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సహచర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు.



బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్రమైన ప్రభావం చూపుతాయని, వాటి నిర్మూలనకు ప్రభుత్వంతో పాటు సమాజమంతా బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలను చైతన్యపరిచేలా ఈ ప్రచార రథం విస్తృతంగా తిరుగుతూ అవగాహన కల్పించనుందని తెలిపారు. అనంతరం తిరుపతి కలెక్టరేట్‌లో తిరుపతి జిల్లాలో మహిళలు, పిల్లలు, వికలాంగులు & వృద్ధులకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ చైర్‌పర్సన్ & కమిటీ సభ్యుల అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు చేరువయ్యే విధానం, పెండింగ్ అంశాలు, మెరుగుదల చర్యలపై అధికారులతో సవివరంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, సమర్థవంతంగా చేరేలా అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు & వృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా శాసనసభ కమిటీలు కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు

# “7 మంది సీనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్:



## -కృష్ణా జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పల హారిక“

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 21:
కృష్ణా జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి ఉప్పల హారిక గారు జిల్లా పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న 7 మంది సీనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్ కల్పించి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా ప్రమోషన్ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ కన్నమ నాయుడు గారు, ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీ ఆనంద్ కుమార్ గారు, పరిపాలనాధికారి శ్రీ తేజస్వి గారు మరియు జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రమోషన్ పొందిన అధికారులు:**

- సురేష్ కుమార్ – మొవ్వ మండలం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
- జగదీష్ కుమార్ – కంచికచర్ల మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
- శ్రీమతి దమయంతి – చాట్రాయి మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
- కృష్ణ బాబు – కృత్తివెన్ను మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
- శ్రీమతి సునీత – జిల్లా పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
- శ్రీమతి దుర్గా మల్లేశ్వరి – వీరులపాడు మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
- సాయి గోపాల్ – గన్నవరం మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

# స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 21:
తెలిపారు. స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు నిర్మాణ పనులపై బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు.

సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వడివడిగా కొనసాగించాలని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి 2026వ సంవత్సరం బంగారు సంవత్సరంగా నిలుస్తుందన్నారు. పర్యాటక రంగం మాస్టర్ ప్లాన్ లో గుర్తించిన రాష్ట్రీయ రహదారుల అభివృద్ధికి వేగంగా అంచనాలు రూపొందించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సూర్యలంక, వాడరేవు, పాండురంగాపురం, రామాపురం బీచ్ లు మరింత ప్రాచుర్యంలోకి రానున్నాయని వివరించారు. ఇప్పటికే జాతీయ రహదారులు అనుసంధానం అవుతున్నాయన్నారు.

హౌస్ బోట్ ఏర్పాటు, పేరలి కాల్వ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి వేగంగా అనుమతులు వచ్చాయని కలెక్టర్ చెప్పారు. జల వనరుల శాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి వేగంగా అనుమతులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు లభించిన నేపథ్యంలో వడివడిగా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. ఫిష్ ఆంధ్ర యూనిట్లు సూర్యలంకలో తక్షణమే గ్రౌండింగ్ చేయాలన్నారు. హరిత రిసార్ట్స్ లో సమావేశ మందిరం త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే ఫర్నిచర్ వచ్చినందున పర్యాటకులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు.



ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి షేక్ అలి అస్గర్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, ప్రాజెక్ట్ మేనేజర్, అనుబంధ శాఖ అధికారులు వీక్షణ సమావేశం ద్వారా పాల్గొన్నారు




# విద్యా సంస్థల పరిధిలో సిగరెట్లు అమ్మకం నేరం

## -బాపట్ల పట్టణ సీఐ రాంబాబు

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 21:
100 మీటర్ల లోపల స్కూల్స్, కాలేజీల పక్కన పొగాకు గుట్కా విక్రయం చట్టవిరుద్ధం
ఈగల్ ఐజిపి ఆకే రవి కృష్ణ బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలమేరకు బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డులో విద్యా సంస్థల సమీపంలో సిగరెట్లు అమ్మకం చేస్తున్న దుకాణాలపై బాపట్ల ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ... బాపట్ల పట్టణంలోని విద్యా సంస్థల పరిధిలో నిబంధనలు అతిక్రమించి దుకాణాల్లో సిగరెట్లు, పొగాకు సంబంధిత ఉత్పత్తులు విక్రయించేవారికి జరిమానా మరియు చట్టపరమైన చర్యలు తప్పవని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు తెలిపారు. విద్యాలయాల చుట్టూ 100 గజాల దూరంలో సిగరెట్లు అమ్మకూడదని దుకాణదారుల యజమానులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో దూమపానం చేస్తే జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.విద్యా సంస్థల పరిసరాలలో సిగిరెట్లు అమ్ముతున్న దుకాణదారులకు జరిమానా విధించారు.

# శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు పనుల వేగావంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి..,

## -నగర మేయర్ కోవెలమూడి..

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 21.
స్థలాలు లేదా భవనాలు కోల్పోతున్న ప్రతి ఒక్కరికీ నిబందనల ప్రకారం టిడిఆర్ బాండ్లు, నష్ట పరిహారం అందిస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో కమిషనర్ కె.మయూర్ అశోక్ తో కలిసి శంకర్ విలాస్ వంతెన నిర్మాణంకు సంబందించి ప్రభావిత భవన యజమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ వంతెన నిర్మాణం వలన ఏ ఒక్కరికీ నష్టం కల్గకూడదని, ఎవరిని ఇబ్బంది పెట్టకూడదనే తమ లక్ష్యమన్నారు. పనుల్లో భాగంగా ఇప్పటికే పిల్లర్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రజల సౌకర్యం దృష్ట్యా వంతెన పనులు వేగంగా జరిగేలా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. వంతెన నిర్మాణంలో భాగంగానే ఆర్యుబి నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి కౌన్సిల్ తీర్మానం చేసి పంపామని త్వరలో అనుమతులు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. భవన యజమానులకు అనుమానాలు నివృత్తి చేయడానికి జాయింట్ సర్వే చేయిస్తామని, అందుకు తేదీని తెలపాలని కోరారు.కమిషనర్ మాట్లాడుతూ వంతెన నిర్మాణ పనులు గత ఏడాదికి పైగా జరుగుతున్నాయని, ప్రజల నుండి పనులు త్వరగా పూర్తీ చేయాలని విజ్ఞప్తులు అందుతున్నాయన్నారు. ఇప్పటికే షుమారు 70 శాతానికి పైగా యజమానులు ఆమోదం తెలిపారని, వారికి నష్ట పరిహారం చెల్లించామని, టిడిఆర్ బాండ్లు ఆన్ లైన్ లో ప్రాసెస్ లో ఉన్నాయని తెలిపారు. మిగిలిన వారు కూడా ముందుకు వస్తే వంతెన పనులు త్వరితగతిన పూర్తీ అవుతాయని తెలిపారు. యజమానుల అనుమానాలు నివృత్తి చేసేలా వారితో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తామన్నారు. కనుక నగరానికి కీలకమైన శంకర్ విలాస్ వంతెన పనుల వేగవంతంకు సహకరించాలని కోరారు. సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపి రెహ్మాన్, బ్రాడిపేట, అరండల్ పేట భవన యజమానులు పాల్గొన్నారు

# ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## - వ్యవసాయ శాఖ అధికారి వీ. జగ్గారావు

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల జనవరి 21:-
మండల కేంద్రమైన కారంపూడి పట్టణంలో బుధవారం వ్యవసాయ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. యూరియా మరియుఇతర ఎరువులను అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి వీ. జగ్గారావు గారు హెచ్చరించారు. . షాపులలోని ఎరువుల భౌతిక నిల్వలు, స్టాక్ రిజిస్టర్ నిల్వలు, వ -జూశీం మెషిన్ లోని నిల్వలను తనిఖీ చేసినారు. ఎరువుల డీలర్లు అందరూ అమ్మిన ఎరువులను వెంటనే వ-జూశీం మెషిన్ నందు నమోదు చేయాలనీ తెలిపినారు. ఎట్టిపరిస్థితులలో నిర్లక్ష్యం వహించరాదనీ తెలిపినారు. ఎరువులను అధిక ధరలకు అమ్మినా మరియు వ-జూశీం మెషిన్ నిల్వలలో వ్యత్యాశం ఉన్నా ఎరువుల లైసెన్సలను వెంటనే సస్పెండ్ చెస్తామని డీల్లర్లను హెచ్చరించారు. కారంపూడి మండలంలో తగినన్ని యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఎవరు తొందరపడి అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, అదేవిధంగా సరిపడా ఎరువుల సరఫరా జరుగుతుందని తెలియజేశారు.



**రబీ పంటల నమోదు**

రబీ పంటలను సాగుచేసిన రైతులందరు విధిగా మీ గ్రామాలలో ఉన్నటువంటి రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలసిందిగా కోరారు. ఈ రోజు కారంపూడి మండలంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించి, గ్రామ వ్యవసాయ సహాయకులకు పలు సలహాలు, సూచనలను తెలియచేసి, గ్రామాలలో సాగుచేసిన పంటలను 100 శాతం త్వరగా ఈ-పంట నమోదు పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, పిడుగురాళ్ల దీ. శ్రీ కృష్ణదేవరాయలు గారు మరియు స్థానిక వ్యవసాయ అధికారిగ్రా. నరసింహారావు గారు పాల్గొన్నారు.





# బ్రాహ్మణ సేవా సమితి వారి ఉచిత సామూహిక ఉపనయనములు.

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 21.
బ్రాడీపేట 1/ 13 లో ఉన్న బ్రాహ్మణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25వ తారీకు నాడు ఉచిత సామూహిక ఉపనయనములు నిర్వహించదలచినట్టు కన్వీనర్ బొప్పుడి శివరామకృష్ణ ప్రసాద్ తెలియజేశారు. బ్రాహ్మణ సేవా సమితి వారు ఎన్నో సంవత్సరములుగా ఉచిత సామూహిక ఉపనయనములు నిర్వహించుచున్నట్టు తెలియజేశారు ఈ అవకాశం బ్రాహ్మణులకు మాత్రమే అని చెప్పారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సమితిలో ఉపనయనముల కరపత్రముల ఆవిష్కరణ జరిగింది. ఉపనయనములు చేసుకోదలుచుకున్న వారు ఫిబ్రవరి 15వ తారీకు లోపల బ్రాహ్మణ సేవ సమితి ఆఫీసులో అప్లికేషన్ అందజేయవలెను అని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నందిరాజు పాండురంగారావు, ఉపాధ్యక్షులు వేదాంతం వెంకట వినోద్ కిరణ్, కార్యదర్శి రంగా వజ్జుల లక్ష్మీపతి, కోశాధికారి తుళ్లూరు ప్రకాష్, కో కన్వీనర్ ముక్కామల మారుతి రాంగోపాల్, సభ్యులు గొల్లపూడి రామకృష్ణారావు, కర్లపాలెం బాలకృష్ణ, , కటక రాజు సాయిబాబా శర్మ, ఇంజనంపాటి సుబ్రహ్మణ్యం, దుర్భ ఫణిభూషణ్ మరియు తూటు పల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబం నుంచి ఎస్సై స్థాయికి

## -గ్రామీణ ఆణిముత్యం భాను: ఎమ్మెల్యే ఏలూరి:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 21:
నిరుపేద కుటుంబం నుంచి ఉన్నత విద్యను అభ్యసించి, కష్టపడి ఎస్సై స్థాయికి భాను ఎదగడం గర్వకారణమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.బుధవారం మార్టూరులోని తన క్యాంప్ కార్యాలయంలో నాయుడుపేట ఎస్సై శివరాత్రి భాను ఎమ్మెల్యే ఏలూరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజారక్షణే లక్ష్యంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ మరిన్ని పదోన్నతులు సాధించాలని ఆకాంక్షించారు. మార్టూరు మండలం జొన్నతాళి గ్రామానికి చెందిన భాను నిరుపేద కుటుంబంలో జన్మించి, ఉన్నత విద్యను అభ్యసిస్తూ కష్టపడి పోలీసు శాఖలో ఎస్సై స్థాయికి చేరడం గ్రామీణ యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కష్టానికి తగ్గ ఫలితం తప్పకుండా దక్కుతుందనడానికి భాను జీవితం నిదర్శనమని అన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, ఆ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని భాను కు ఎమ్మెల్యే ఏలూరి సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి భాను ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# గతం లో ఎన్నడు జరగని విధంగా ప్రజలకు గుర్తుండే విధంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి.

**- ఈ నెల 24 వ తేదీ కల్లా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి చేయాలి -జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి**

**-జిల్లా కేంద్రంలో ని ప్రతి కార్యాలయం లో ఆవరణలో జాతీయ పతాకం అవిష్కరించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 21
: ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కేంద్రం లో ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లు పై సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26న జిల్లా కేంద్రం పోలీస్ పెరేడ్ మైదానం నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను అధికారులు అందరు సమన్వయం తో పని చేసి ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 26 న జిల్లా కేంద్రం లోని పోలీస్ పెరేడ్ మైదానము నందు ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని ఇందుకోసం అన్ని ఏర్పాట్లును ఈ నెల 24 సాయంత్రం కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ పతాకం, ప్రధాన వేదిక వద్ద స్టేజ్ డెకరేషన్, మరియు పోలీస్ పెరేడ్ కోసం పోలీసులు,మాజీ సైనికులు, యన్ సి సి, స్కౌట్ పోలీసు బ్యాండ్, విద్యార్థుల పెరేడ్ చక్కగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని దీనిపై ప్రత్యేక దృష్టి సాధించాలని డిఎస్పిని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మొత్తానికి జాయింట్ కలెక్టర్ నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు అన్నారు.

శకటాలు, స్టాల్స్, సిట్టింగ్
ప్రోటోకాల్ ఏర్పాట్లును డిప్యూటీ కలెక్టర్, బాపట్ల ఆర్డీఓ,తహశీల్దార్ చూడాలన్నారు. జాతీయ సమైక్యత ఉట్టిపడేలా, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉండే విధానగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని, మంచి చాతుర్యం కలిగిన యాంకర్స్ ను అందుబాటులో ఉంచాలని డీఈఓ ను ఆదేశించారు. పోలీస్ పెరేడ్ మైదానం నందు యల్ ఈ డి లు, టెంట్స్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఈ ఈ ను ఆదేశించారు. గ్రౌండ్ నందు అంబులెన్స్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకి సూచించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలియజేసేలా శకటాల ప్రదర్శన మరియు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని,జిల్లా కేంద్రంలో ని ప్రతి కార్యాలయం లో ఆవరణలో జాతీయ పతాకం అవిష్కకారణ చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రముఖులకు,మీడియాకు,విద్యార్థుల కు హాజరైన వారికి స్నాక్స్, వాటర్ అందించాలని డి ఎస్ ఓ ను,గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ ను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు మరియు జిల్లాలో వివిధ రకాలు గా సేవ చేసిన స్వచ్ఛంద సంస్థలు, జాతీయ స్థాయి లో గుర్తింపు పొందిన వారికి మరియు జిల్లాలో ఇతర కార్యక్రమాలు



బాగా చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని, ప్రశంసా పాత్రల వివరాలను కలెక్టరేట్ లోని ఏ ఓ గారికి జాబితాను అందజేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో బాపట్ల,చీరాల
ఆర్డీఓ లు,పి.గ్లోరియా,చంద్రశేఖర్ నాయుడు, కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున రావ్, పశుసంవర్ధక శాఖ జె డి.వేణు గోపాల్, ఏ డి,ఐ &పిఆర్, పి.వెంకట్రమణ, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, డి యం & హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఐ. సి డి ఎస్,గృహ నిర్మాణ సంస్థ పి డి లు,రాధమాదవి,వెంకటేశ్వర రావు, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, మునిసిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,ఆర్ & బి.ఈ ఈ అరుణ, , కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ షఫీ,బాపట్ల, తహశీల్దార్లు, షాక్ సలీమా, పోలీసు శాఖ నుండి డి ఎస్ పి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో రోడ్డు భద్రతపై అవగాహన

## -వాహనదారులు నిబంధనలు పాటించాలి : జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామయ్య రెడ్డి:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 21:
రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు మరింత అవగాహన పెంచుకోవాలని బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామయ్య రెడ్డి సూచించారు. రహదారి భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయం సమీపంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, కార్లు నడిపే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతుందని, అలాగే అధిక వేగంతో ప్రయాణించడం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ స్వయంగా జాగ్రత్తలు తీసుకుంటేనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల పరిశీలకుడు ఎంవీఐ రంగారావు, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

## చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు హెచ్చరిక



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 21 :
చిలకలూరిపేట: పట్టణంలోని వ్యాపారస్తులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దని చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ అధికారుల పేరుతో కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు.ట్రేడ్ లైసెన్స్ పేరుతో ఫోన్ కాల్స్
కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మున్సిపల్ కమిషనర్ పేరు చెప్పి వ్యాపారస్తులకు ఫోన్ చేస్తున్నారు. "మీ ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసింది, వెంటనే నగదు చెల్లించకపోతే లైసెన్స్ రద్దు అవుతుంది" అని భయపెడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు గుర్తించారు.
మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు సూచించిన ప్రధానంగా 9392084710 అనే నంబర్ నుండి ఫోన్ కాల్స్ వస్తున్నాయని, ఆ నంబర్ తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ పేరు మీద గానీ, మరే ఇతర ప్రైవేట్ నంబర్ల నుండి గానీ ఫోన్ చేసి గూగుల్ పే లేదా ఫోన్ పే చేయమని అడిగితే నమ్మవద్దు.
ట్రేడ్ లైసెన్స్ ఫీజులు లేదా ఇతర మున్సిపల్ పన్నులను కేవలం అధికారిక కార్యాలయంలో లేదా ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే చెల్లించాలి.మున్సిపల్ యంత్రాంగం ఎప్పుడూ ఫోన్ కాల్స్ ద్వారా వ్యక్తిగత ఖాతాలకు నగదు పంపమని కోరదు.
ఇటువంటి అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలి. పి. శ్రీహరిబాబు, మున్సిపల్ కమిషనర్వ్యాపారస్తులు ఎవరూ కూడా ఇటువంటి మోసపూరిత మాటలు నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని, సైబర్ నేరగాళ్ల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఏదైనా సందేహం ఉంటే నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి అధికారులను కలవాలని స్పష్టం చేశారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు'
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఈ..నారీ,సిఆర్పి లకు నిర్వహించిన శిక్షణ తరగతులు.

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 21:
మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏ.పి.ఎం. శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఈ-నారీ, సి.ఆర్.పి.ల కొరకు శిక్షణా కార్యక్రమం బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశాలలో నిర్వహించారు.కొత్తగా అమలు చేస్తున్న ఈ-నారీ,సి.ఆర్.పి. వ్యూహాలలో భాగంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని శ్రీమన్నారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వారి అవసరాలు ఏమిటి,వారు విధులు, నిర్వహించకూడని అంశాలతో అనే శిక్షణ నిచ్చారు. విధులను వేగవంతంగా నిర్వహించడానికి వారిని నియమించడం జరిగిందన్నారు. సామాజిక మూలధనాన్ని పెంచడానికి,సభ్యులు,సంఘాల ఖాతాలు పారదర్శకంగా ఉండేలా చూడటానికి ఆర్‌డిఏ తరపున ఎంపికను సకాలంలో,విజయవంతంగా అమలు చేయడానికి ఈ చర్యలు తీసుకుంటున్నా మన్నారు. వారి అర్హతలు,సభ్యురాలు అయితే అదే సంఘం యొక్క సభ్యురాలై ఉండాలన్నారు. ఆ గ్రామంలో నివసించే వారై ఉండాలని వయస్సు 18నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలనీ, 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఫోన్ కలిగి ఉండాలి సంఘ కార్యకలాపాల గురించి చురుకైన సభ్యురాలై ఉండాలన్నారు.ప్రతి 10 సంఘాలకు ఒకరు ఉంటారని, చేయవలసిన పనులు.నెలవారీ సంఘ సమావేశాలను ఎలా నిర్వహించాలి, పుస్తకాలు ఎలా నిర్వహించాలి.
ఆర్ఏఎస్ విధానాన్ని సభ్యులందరికీ తెలియజేయాలి, ప్రతి సంఘానికి వారి ఆర్థిక కార్యకలాపాల గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలనారు.సంస్థ యొక్క ఆలోచనల గురించి సభ్యులకు అవగాహన కల్పించి, ఆ దిశగా ముందుకు సాగేలా ప్రోత్సహించాలని శ్రీమన్నారాయణ తెలిపారు.ఖాతా పుస్తకాలను తమ వద్ద ఉంచుకోకూడదన్నారు.నగదు లావాదేవీలు చేయకూడదనీ. సభ్యుల నుండి డబ్బు తీసుకోకూడదన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం తర్వాత,ర్యాలీ నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం.రమేష్, ఎల్.సి.సి.సి కె.విధ్, సి.సి.సి.ఎన్ డి.పాక్ కె. రజని,పి.నరేంద్ర అకౌంటెంట్ జి. శిరీష,సి.ఆర్.పి.లు మరియు మండల సమన్వయకర్తలు పాల్గొన్నారు.





# పల్నాడు అభివృద్ధికి కేంద్ర పథకాలు కీలకం

## నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 21 : నరసరావుపేట జిల్లా కలెక్టరేట్లో జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ కృతికా శుక్లా, సంబంధిత అధికారులతో బుధవారం నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, కేంద్ర నిధుల వినియోగమే అజెండాగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి సూచనలు చేశారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ జిల్లాకు కేంద్ర నిధులు ఎక్కువగా రాబట్టేందుకు అధికారులు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, ప్రతి పథకం పై పూర్తి అవగాహన పెంచుకుని సమన్వయంతో ఎక్కువ ప్రతిపాదనలు రూపొందించి కేంద్ర ప్రభుత్వాన్ని నిరంతరం సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా గిరిజనాభివృద్ధి (ఐటీడీఏ), రైల్వేస్, జాతీయ రహదారులు, కేంద్ర ప్రభుత్వ ఉపాధి పథకాలు, హార్టికల్చర్, ఇరిగేషన్, ఉపాధి హామీ పథకం, గృహ కల్పన, సిఎస్ఆర్ నిధులు, వైద్యం, స్కిల్ డెవలప్మెంట్ వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పల్నాడు జిల్లా పర్యటన నేపథ్యంలో ఇప్పటికే సుమారు రూ.1500 కోట్ల రుణాలు మంజూరైనందున, ఈ నిధులు ప్రజలకు త్వరగా అందేలా అధికారులు వేగం పెంచాలని ఎంపి సూచించారు. ట్రాన్స్‌జెండర్లకు శిక్షణ ఇచ్చి రుణాలు అందిస్తున్న విధానాన్ని అభినందిస్తూ, ఇదే తరహాలో గిరిజనులకు కూడా రుణ సదుపాయాలను విస్తరించాలని తెలిపారు. సూర్యఘర్ పథకంలో పురోగతి మరింత పెంచాలని సూచించారు. ఇరిగేషన్ అంశంలో వరికిపూడిసెల ప్రాజెక్టును వేగంగా పట్టాలెక్కించేందుకు, నీటి వనరుల అభివృద్ధికి (ఆర్ఆర్ఆర్) స్కీమ్ అమలు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల అభివృద్ధిపై చర్చించారు. జాతీయ రహదారుల విషయంలో ప్రస్తుతం కొనసాగుతున్న హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని, కొత్త ప్రతిపాదనలు, భూసేకరణ, అడ్డంకుల తొలగింపుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. వినుకొండగుంటూరు జాతీయ రహదారిని త్వరగా ప్రారంభించాలని, రహదారుల వెంబడి గ్రీనరీ పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

హార్టికల్చర్ విభాగంలో పల్నాడు జిల్లాను ఉద్యానవన హబ్‌గా అభివృద్ధి చేయాలని, నకరికల్లు వద్ద ఇండో‌ఇజ్రాయిల్ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. పీఎం ఎఫ్ఎంఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎక్కువ అప్లికేషన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం సిఎస్ఆర్ నిధులు ఎక్కువగా సాధించే దిశగా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని చర్చించారు. రైల్వేస్ విభాగంలో ఆర్ఓబీలు, ఆర్యూబీల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి భూసేకరణ, నిధుల ప్రతిపాదనలపై రైల్వే అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. గిరిజనాభివృద్ధి చర్చలో భాగంగా పీఎం జన్మన్, పీఎం




ఈజిపి, పీఎం కేవై వంటి పథకాల ద్వారా గృహకల్పన, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, ఇందుకు సంబంధించి మరిన్ని నిధుల ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు.

డ్వామా శాఖకు సంబంధించి సవరించిన జి రామ్ జి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామసభలు విస్తృతంగా నిర్వహించి జాబ్ కార్డుల జారీ పెంచాలని, సిసి రోడ్లు, డ్రైన్లు, వాటర్ షెడ్స్, గోకుల్ షెడ్స్ అభివృద్ధికి ఎక్కువ ప్రతిపాదనలు పంపాలని సూచించారు. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా పీఎం కుశల్ వికాస్ యోజన పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, చదలవాడ అరవింద్ బాబు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి
## -పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా




నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 21 : జిల్లాలో 2026 సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షలు ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన సమన్వయ సమావేశంలో పరీక్షల నిర్వహణపై ఇంటర్మీడియట్, రెవెన్యూ, పోలీస్, వైద్య, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, పోస్టల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్ల మూసివేత, ఫ్లైయింగ్ స్క్వాడ్‌ల ద్వారా మాల్ ప్రాక్టీస్ నియంత్రణ చేపట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు, విద్యుత్ సరఫరా నిరంతరం ఉండేలా చూడాలని, విద్యార్థుల కోసం అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జవాబు పత్రాల పంపిణీ, పోస్టింగ్ వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యాధికారి నీలావతి దేవి మాట్లాడుతూ, థియరీ పరీక్షలు 23-02-2026 నుంచి 24-03-2026 వరకు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 34,376 మంది విద్యార్థులు 49 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు వ్రాయనున్నారని వివరించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ తో ప్రజలకు భరోసా...ఎమ్మెల్యే నసీర్..



బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 21.
ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఎమ్మెల్యే నసీర్ ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరి నుంచి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. మొత్తం 232 మంది తమ సమస్యలను ప్రజాదర్బార్ లో అర్జీల రూపంలో అందించారు. ఆయా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజల వేదనలను ఆలకించే వేదికగా మారిందని చెప్పారు. రేషన్ కార్డుల్లో తప్పులు, ఇంటి పట్టాలు, పింఛన్లు వంటి అంశాలపై ప్రజల నుంచి అధికంగా అర్జీలు వచ్చాయని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి పట్టాలకు కనీసం స్థలాలు ఎక్కడో కూడా చూపించలేదని ఎక్కువ మంది బాధితులు అర్జీలు ఇచ్చారన్నారు. ఇంటి పట్టా చేతికిచ్చి ఆర్భాటంగా ప్రచారం చేసుకుని.. స్థలం కూడా చూపించని గత వైసీపీ అసమర్థ ప్రభుత్వాన్ని ఏమనాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి నిరంతరం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతోందని చెప్పారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్ తోపాటు ప్రజాప్రతినిధుల ద్వారా ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, స్వర్ణాంధ్రసాధన వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ప్రాంతంలో ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపిస్తామని స్పష్టం చేశారు

# "అవయవాల దానం చేసిన వసంతరాయల కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం-ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్"

మచిలీపట్నం (పెన్ పవర్ ) జనవరి 21:
కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలంలోని పెద్ద చందాల గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, అవయవాలు దానం చేసిన చందు వీర వెంకట వసంత రాయలు స్వగృహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వసంత రాయలు గత సంవత్సరం జూలై మాసం 28వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం దగ్గర దిగమర్రు గ్రామంలో రహదారి ప్రమాదానికి గురై గుంటూరులోని ఈస్టర్ రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆగస్టు 3 వ తేదీన మృతి చెందారు. దీంతో అతని కుటుంబ సభ్యులు అతని 6 అవయవాలను జీవనధార్ వెబ్సైట్ ద్వారా దానం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం సాయంత్రం వసంతరాయులు ఇంటికి వచ్చి అతని సతీమణి నాగ పుష్పవతి(45),కుమారుడు సీతారామరాజు (25),కుమార్తె జాహ్నవి (21) లను కలిసి వసంత రాయల చిత్రపటానికి పూలమాల వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వసంత రాయలు కుటుంబ సభ్యులను ఓదార్చి, పిల్లలు ఏం చదువుకున్నారు, ఏం చేస్తున్నారు అని వివరాలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... పుట్టెడు దుఃఖం గుండెల్లో పెట్టుకొని అవయవాల దానానికి ముందుకు వచ్చిన వసంతరాయుల కుటుంబాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. అతని కుమార్తె జాహ్నవికి వినికిడి లోపంతో పాటు మాటలు రావని తెలుసుకున్నానని టీటీడీ శ్రవణం ప్రాజెక్టు ద్వారా సహాయం అందించాలని అధికారులకు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఉపముఖ్యమంత్రి ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కళ్యాణ్ శివ శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్



నాయుడు, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, పెడన అవనిగడ్డ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్, మచిలీపట్నం ఇన్చార్జ్ ఆర్డిఓ పోతురాజు, జెడ్పి సిఈఓ కన్నమ నాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్, డీఎఫ్ఓ సునీత, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణ రావు, ఎన్ ఐ సి డి ఐ ఓ పని కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ,మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ తులసిరావు , తహసిల్దార్ శశి కుమార్, ఎంపీడీవో శ్రీనివాసరావు, స్థానిక నాయకులు బండ్రెడ్డి రామకృష్ణ, పంతం వెంకట గజేంద్రరావు, నర్సాపురం మాజీ ఎంపీపీ కనకరాజు, తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో భారీ అగ్నిప్రమాదం

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు**

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది ఎమ్మెల్యే హామీ**





నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 21 : నరసరావుపేటలో బుధవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన దుకాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే, బాధిత వ్యాపారులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రమాదంలో నష్టపోయిన దుకాణ యజమానులకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రమాదానికి గల కారణాలపై అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అగ్నిమాపక శాఖ మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే నష్ట అంచనా నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి అగ్నిప్రమాదాలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కోరారు

# రాచరికపు పోకడలు... ప్రచారపిచ్చితోనే సర్వేరాళ్లు, పాసు పుస్తకాలపై
# జగన్ తన బొమ్మలు వేయించుకున్నాడు : అనగాని

**భూ సమసలను ప్రాధాన్యతక్రమంలో పరిష్కరిస్తున్నాం-2027 నాటికి రీసర్వే సమస్యలకు ముగింపు పలుకుతాం**

**రాజకీయాలపై నాకున్నఆసక్తి గమనించి ప్రత్తిపాటి నన్ను ప్రోత్సహించారు.-ప్రపంచంలో ఒంగోలు జాతికి ఎదురులేదు.. చిలకలూరిపేటలో ప్రత్తిపాటికి తిరుగులేదు**

**రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్-రైతులు..వారి జీవనవిధానం.. వ్యవసాయమంటే ప్రత్తిపాటికి ఎంతో మక్కువ : అశోక్ రెడ్డి**

**ప్రత్తిపాటి వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లా రైతులకు ఎంతో మేలు చేశారు : ముళ్లపూడి బాపిరాజు**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 21 :
చిలకలూరిపేట : రాచరికపు పోకడలతో పాటు.. తనలోని ప్రచారపిచ్చివల్లే జగన్ భూహద్దులు నిర్ణయించే సర్వే రాళ్లు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలపై తన బొమ్మలేసుకున్నాడని అనగాని తెలిపారు. తవ్వకాల్లోని పురావస్తు విశేషాల్లో రాజుల చరిత్ర బయటపడినట్టు.. భవిష్యత్ లో తన గురించి ముందు తరాలు చెప్పుకోవాలన్న కాంక్షతోనే జగన్ పిచ్చిచర్యలకు పాల్పడ్డాడన్నారు.

రాష్ట్రంలోని భూ సమసలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని, 2027 నాటికి భూముల రీసర్వే తప్పకుండా పూర్తిచేస్తామని ఆయన స్పష్టంచేశారు

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో చిలకలూరిపేటలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో భాగంగా నాలుగోరోజు సాయంత్రం పోటీలకు ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా ఆహ్వానించి మాజీమంత్రి ప్రత్తిపాటి.. ఎడ్ల పందేల నిర్వాహకులు.. పత్తిపాటి ఫౌండేషన్ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం అనగాని, ముత్తుముల, ముళ్లపూడి ఎడ్లపందేలకు విచ్చేసిన రైతులు.. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

రాజకీయాలపై నాకున్నఆసక్తి గమనించి ప్రత్తిపాటి ప్రోత్సహించారు.

ఆరుగాలం శ్రమించే రైతుల కష్టాన్ని మరిపించేవి ఇలాంటి ఎడ్ల పందేలేనని, అలాంటి పోటీల నిర్వహణకు పూనుకున్న ప్రత్తిపాటి పుల్లారావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు అనగాని తెలిపారు. తాను హైదరాబాద్ లో వ్యాపారం చేసేటప్పుడు.. పుల్లారావును కలిసి, రాజకీయాలపై నాకున్న ఆసక్తిని తెలియచేస్తే, ఆయన ఎంతగానో ప్రోత్సహించారని సత్యప్రసాద్ నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులుగా 4 సార్లు, సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా, వ్యవసాయమంత్రిగా పనిచేసిన ఆయన అనుభవం..తమకెంతో ఉపయోగపడిందన్నారు. ఒంగోలు గిత్తలు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుప్రఖ్యాతులు పొందాయని, ఆ జాతికి ఎదురులేదని, అలానే చిలకలూరిపేటలో ప్రత్తిపాటికి తిరుగులేదని అనగాని స్పష్టంచేశారు.

రాష్ట్రం.. ప్రజలకోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల కష్టం

ఈ క్షణం కూడా దావోస్ పర్యటనలో పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నది మనందరి కోసం, రాష్ట్రం కోసమని, గత పాలకులు రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనక్కు తీసుకెళితే, తిరిగి అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు, లోకేశ్ లు పనిచేస్తున్నారని సత్యప్రసాద్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, వాటికి కొనసాగింపుగా ప్రత్తిపాటి జాతీయస్థాయి ఎడ్ల పందేలు నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు.

రైతులు.. వారి జీవన విధానమంటే ప్రత్తిపాటికి ఎంతో మక్కువ : ముత్తుమల అశోక్ రెడ్డి (శాసనసభ్యులు)

రైతులు, వారి జీవన విధానమంటే ప్రత్తిపాటి పుల్లారావుకి ఎంతో మక్కువని, వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు రైతులు



కోరిన యాంత్రీకరణ పరికరాలు, వివిధ రకాల పనిముట్లను వెంటనే అందచేశారని అశోక్ రెడ్డి తెలిపారు. రెవెన్యూశాఖ మంత్రి సత్యప్రసాద్ గత ప్రభుత్వం రైతులకు చేసిన అన్యాయాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలకు అనుగుణంగా సరిదిద్దుతున్నారని అశోక్ రెడ్డి చెప్పారు.

ప్రత్తిపాటి మంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లా రైతులకు మేలు చేశారు : ముళ్లపూడి బాపిరాజు (పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్)

తనకు గురు సమానులైన ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల పందేలను కళ్లారా చూడటం నిజంగా చెప్పలేని ఆనందాన్ని కలిగించిందని ముళ్లపూడి బాపిరాజు తెలిపారు. ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లా రైతుల పక్షాన ఏమికోరినా కాదనకుండా చేశారని బాపిరాజు గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరణ:




పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 21:
పెన్ పవర్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సహచర న్యాయవాదులతో కలిసి ప్రారంభించిన బాపట్ల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్త పార్టీలు

**విజయవాడ, జనవరి 21, పెన్ పవర్:**
ఏపీలో కొత్త పార్టీలు రానున్నాయా? ఆ స్పేస్ ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఏపీలో ప్రాంతీయ పార్టీల హవా నడుస్తోంది. జాతీయ పార్టీల ప్రభావం అంతంత మాత్రమే. అధికార టిడిపి, జనసేనలు ప్రాంతీయ పార్టీలు. వాటితో అధికారం పంచుకున్న బిజెపి జాతీయ పార్టీ. మరో ప్రతిపక్ష పార్టీగా వైసీపీ ఉంది. అది సైతం ప్రాంతీయ పార్టీ. ఇంకా చిన్నచితకా పార్టీలు ఉండనే ఉన్నాయి. అయితే ఇప్పుడు ప్రాంతీయ పార్టీల ఏర్పాటు అంశం అనేది హాట్ టాపిక్ అవుతోంది. ప్రధానంగా ఏబీ వెంకటేశ్వరరావు, విజయసాయిరెడ్డి, షర్మిలాలు కొత్త పార్టీలు పెడతారని ప్రచారం నడుస్తోంది. అయితే ఈ ముగ్గురు పార్టీలు పెడితే ఎవరికి నష్టం అంటే మాత్రం.. కచ్చితంగా జగన్మోహన్ రెడ్డికి. అయితే ఆ ముగ్గురు టార్గెట్ సైతం జగన్మోహన్ రెడ్డి పార్టీ అని తెలుస్తోంది. వారి పార్టీల ఏర్పాటు వెనుక కూడా ఒక రకమైన వ్యూహం ఉన్నట్లు సమాచారం. అయితే వారి పార్టీ ప్రకటన నేరుగా లేదు కానీ ప్రచారం మాత్రం జరుగుతోంది.ఏబీ వెంకటేశ్వరరావుజగన్మోహన్ రెడ్డి సర్కార్ బాధిత అధికారి. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి సర్కార్లు ఆయన ఇంటలిజెన్స్ అధికారిగా పనిచేశారు. అప్పట్లో వైసీపీ ఎమ్మెల్యేలు చాలామంది టీడీపీలో చేరారు. ఆ సమయంలో నిఘా అధిపతిగా ఉన్న ఆయన టిడిపికి అనుకూలంగా పనిచేశారన్న అనుమానం జగన్ లో ఉండేది. అందుకే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితుడిగా మారారు ఏబీ వెంకటేశ్వరరావు. ఈ రాష్ట్రానికి డిజిపి కావాల్సిన అధికారి లూప్ హోల్స్ లో ఉండిపోయారు. ప్రమోషన్ పొందిన నాడే పదవీ విరమణ చేశారు. అయితే ఇంతటి మూల్యాన్ని చెల్లించుకున్న తనకు తెలుగుదేశం అధికారంలోకి వస్తే మంచి గుర్తింపు ఉంటుందని భావించారు. అయితే తన ఆలోచనకు తగ్గట్టు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తింపు, పదవి దక్కలేదు. పైగా తాను ఆశించినట్టు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి ట్రీట్మెంట్ ఇవ్వడం లేదన్న ఆవేదన ఉంది. మరోవైపు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సైతం తనకు ఇబ్బందులు ఉన్నాయి. అందుకే ఆయన కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తానని ఇటీవల ప్రకటించారు.మరోవైపు విజయసాయిరెడ్డికొత్త పార్టీ పెడతారన్న ప్రచారం నడుస్తోంది. ఏడాది కిందట ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యత్వంతో పార్టీకి కూడా రాజీనామా చేశారు. ఇకనుంచి వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు.. అయితే ఆయన రూటు మార్చినట్టు కనిపిస్తున్నారు. ఇటీవల నిత్యం జగన్ కోటరిని టార్గెట్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో రెడ్డి సామాజిక వర్గాన్ని ఆకర్షించే వీలుగా ఒక కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. దీని వెనుక తెలుగుదేశం

హస్తం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి రెడ్డి సామాజిక వర్గం మద్దతు జగన్మోహన్ రెడ్డికి దక్కకుండా విజయసాయిరెడ్డి తో పార్టీని ఏర్పాటు చేయిస్తున్నారన్న ప్రచారం మాత్రం జరుగుతోంది.వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా టాక్ నడుస్తోంది. తెలంగాణలో తన తండ్రి పేరిట పార్టీ ఏర్పాటు చేసిన షర్మిల అక్కడ నడపలేకపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు అందుకున్నారు. సోదరుడు జగన్తో వచ్చిన విభేదాలతో ఆయనను అధికారం నుంచి దూరం చేయాలని చూసారు. ఆ విషయంలో సక్సెస్ అయిన ఏపీలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కాలేదు. అందుకే కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలను తప్పిస్తుందన్న ప్రచారం నడుస్తోంది. ఈ తరుణంలో ఆమె ప్రత్యేక రాయలసీమ సాధన కోసం ఒక పార్టీని ఏర్పాటు చేస్తారని టాక్ నడుస్తోంది. ఇటీవల రాజకీయంగా యాక్టివిటీస్ తగ్గించారు షర్మిల. అందుకే ఈ ప్రచారం మరింతగా సాగుతోంది. అయితే వీరు రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తారు అనేది ఒక్క ప్రచారం మాత్రమే. వారు పార్టీలు ఏర్పాటు చేస్తే మాత్రం అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కలిగించే విషయమే.






## కార్యకర్తలు సరే... లీడర్లు ఏరీ

**కడప, జనవరి 21, పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని తన వ్యూహాలను పునర్వ్యవస్థీకరించుకునే ప్రయత్నంలో ఉంది. ప్రధానంగా ప్రజల మధ్యకు వెళ్లడం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం అన్నదే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఈ లక్ష్యాలు కార్యరూపం దాల్చడంలో మాత్రం స్పష్టత కొరవడినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించినప్పటికీ, ఆ ఉద్యమాలు పరిమిత స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ఎక్కువగా కార్యకర్తలు, స్థానిక నాయకులకే ఈ బాధ్యతలు అప్పగించడంతో ప్రజల్లోకి బలమైన సంకేతం వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదాపు గత ఇరవై నెలలుగా పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం గమనార్హం. అంతేకాదు, ఆయనకు సన్నిహితుడిగా భావించే సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించలేదు.ఈ పరిస్థితుల్లో పార్టీ పోరాటాలు కేవలం కార్యకర్తల స్థాయికే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల మధ్యకు వస్తానని జగన్మోహన్ రెడ్డి గతంలో రెండు సార్లు తేదీలు ఇచ్చారన్న ప్రచారం జరిగింది. గత ఏడాది జూలై నెలలో ప్రజల్ని కలుస్తానని చెప్పినా, అది కేవలం కొద్ది సమయం పర్యటనకే పరిమితమైంది. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి విస్తృతంగా ప్రజల్లోకి వస్తానన్న మాట కూడా వాయిదా పడింది. తాజాగా పార్టీ వర్గాల్లో పాదయాత్రే తుది నిర్ణయం అన్న చర్చ నడుస్తోంది.అయితే ఈ పాదయాత్ర ఎప్పుడు అనే దానిపై స్పష్టత లేదు. పార్టీ నాయకుల మాటల్లో చెప్పాలంటే 2027 లేదా 2028 వరకూ దీనికి ముహూర్తం ఉండకపోవచ్చని అంటున్నారు. ఇప్పుడే పాదయాత్ర చేపట్టినా ఎన్నికలకు ఇంకా సమయం ఎక్కువగా ఉండటంతో దాని ప్రభావం తగ్గిపోతుందనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నారని సమాచారం. అందుకే ఎన్నికలకు ఒకటి లేదా రెండు సంవత్సరాల ముందు మాత్రమే పాదయాత్ర ప్రారంభించే యోచనలో ఉన్నారని చెబుతున్నారు.ఇదిలా ఉండగా, మధ్యలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు , కార్పొరేషన్ ఎన్నికలు పార్టీకి కీలకంగా మారనున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ ఎలా ముందుకు సాగుతుంది, ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తుందన్నది పెద్ద ప్రశ్నగా మారింది. పైగా జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై కూడా చర్చ సాగుతోంది. ఆయన మోకాళ్ల సమస్యతో పాటు నడుము నొప్పితో బాధపడుతున్నారని ప్రచారం ఉంది. బహిరంగంగా చెప్పకపోయినా, గత కొన్నేళ్లుగా ఆయన వ్యవహార శైలిని గమనిస్తే ఆరోగ్య ఇబ్బందులు ప్రభావం చూపుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటూ వైసీపీ భవిష్యత్ అడుగులు ఎలా ఉండబోతాయన్నదే రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## వైసీపీకి కొత్త అధ్యక్షుడు... ధర్మాన



**గుంటూరు, జనవరి 21, పెన్ పవర్:** చంద్రబాబు ఆలోచన జగన్ చేస్తున్నారా? పార్టీ అధినేతగా ఉంటూ రాష్ట్ర పగ్గాలు మరొకరికి అప్పగించనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2014 వరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఉండేవారు చంద్రబాబు. కానీ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా మారి రాష్ట్ర పార్టీ బాధ్యతలను వేరొకరికి అప్పగించారు. ఇప్పుడు జగన్ సైతం వైసీపీ రాష్ట్ర పగ్గాలు సీనియర్ నేతకు అప్పగించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మొత్తం జగన్మోహన్ రెడ్డి సోలో అన్నట్టు పరిస్థితి మారింది. ఆపై ఆయన చుట్టూ ఆ నలుగురు చేరారని.. వారి వల్లే పార్టీ ఓడిపోయిందన్న విమర్శ ఉంది. అందుకే ఈసారి రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలను సీనియర్ నేతకు అప్పగించేందుకు జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తద్వారా పార్టీలో సీనియర్లకు సైతం గౌరవం కల్పించినట్లు అవుతుంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి కొనసాగుతూ వచ్చారు. గౌరవ అధ్యక్షురాలిగా విజయమ్మ ఉండేవారు. కానీ షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడంతో ఆమెకు అండగా నిలిచేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తప్పుకున్నారు విజయమ్మ. అప్పటినుంచి పార్టీని అంతా తానై నడిపిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే గతంలో విజయసాయిరెడ్డి కొద్దిరోజులపాటు జగన్ తర్వాత అన్నట్టు పరిస్థితి ఉండేది. అటు తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ బాధ్యతలను చూస్తున్నారు. అయితే జగన్ చుట్టూ ఉన్న వారితో పని జరగదని.. పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నందున రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది క్రియేట్ చేయాలన్న ఆలోచన వచ్చినట్లు సమాచారం. పార్టీ అధినేతగా జగన్మోహన్ రెడ్డి ఉంటే.. రాష్ట్ర పార్టీ బాధ్యతలను వేరే నేతకు అప్పగిస్తే బాగుంటుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి వినిపించిందట. అందుకే పార్టీలో ఒక సీనియర్ నేతకు అధ్యక్ష బాధ్యతలు కానీ.. పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్గా కానీ అవకాశం ఇస్తారని తెలుస్తోంది.ఉమ్మడి రాష్ట్రంలోనే సీనియర్ నేతగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు. 1989లో తొలిసారిగా ఆయన పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. మంత్రి కూడా అయ్యారు. రాజశేఖర్ రెడ్డి కి అత్యంత ఆప్తుడిగా మెదిలారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు మంత్రిగా వ్యవహరించారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో రెండున్నర ఏళ్ల పాటు మంత్రి అయ్యారు. మంచి వాగ్దాటితోపాటు సబ్జెక్టు ఉన్న నేత. అటువంటి నాయకుడికి వైసిపి రాష్ట్ర అధ్యక్ష పదవి కానీ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కానీ ఇస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తద్వారా జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీ కి చెక్ పడవచ్చు అన్నది ఆలోచన. ఆపై జగన్మోహన్ రెడ్డి సీనియర్లను కలుపుతున్నారని సంకేతాలు పంపించినట్లు అవుతుంది. అందుకే త్వరలో ధర్మాన ప్రసాదరావు కు కీలక పదవి ఖాయమని తెలుస్తోంది.

# విశాఖలో ఇమ్మిగ్రేషన్ ఆఫీస్

**విశాఖపట్టణం, జనవరి 21, పెన్ పవర్:**
విశాఖపట్నం నగరం రోజురోజుకీ విస్తరిస్తూ ఒక మెగా సిటీగా రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన ఈ నగరానికి తాజాగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక బహుమతి అందించింది. కేంద్ర హోం శాఖఆధ్వర్యంలో పనిచేసే ఇమ్మిగ్రేషన్ బ్యూరో కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం ఉత్తరాంధ్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ కార్యాలయం ప్రారంభం కావడంతో విశాఖతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు విదేశీ ప్రయాణాల విషయంలో పెద్ద ఊరట లభించనుంది.ఇప్పటికే మరో ముఖ్యమైన అభివృద్ధి కూడా సమీప భవిష్యత్తులో పూర్తి కాబోతోంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే కొన్ని నెలల్లో అందుబాటులోకి రానుంది. అక్కడి నుంచి తొలి అంతర్జాతీయ విమానం విదేశాలకు ఎగరబోతున్నట్టు సమాచారం. రానున్న రోజుల్లో అమెరికా, ఆస్ట్రేలియా సహా పలు దేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఇమ్మిగ్రేషన్ సేవలు తప్పనిసరి కావడంతో విశాఖలోనే ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం సమయోచిత నిర్ణయంగా భావిస్తున్నారు.ఇంతవరకూ విశాఖ లేదా ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి విదేశాలకు వెళ్లాలనుకునే వారు తప్పనిసరిగా హైదరాబాద్ లేదా చెన్నై నగరాలకు వెళ్లి అక్కడ ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి వచ్చేది. దీనివల్ల సమయం, ఖర్చు రెండూ ఎక్కువయ్యేవి. ఇప్పుడు ఈ సదుపాయం నేరుగా విశాఖ లో లభించనుండటంతో ప్రజలకు పెద్దగా ఉపశమనం కలగనుంది. విదేశీ ఉపాధి, ఉన్నత విద్య, వ్యాపార అవసరాల కోసం వెళ్లే వారి సంఖ్య ఈ ప్రాంతంలో వేగంగా పెరుగుతోంది. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకునే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.విశాఖకు అంతర్జాతీయ హోదా మరింత బలపడేందుకు ఈ ఇమ్మిగ్రేషన్ బ్యూరో కార్యాలయం కీలకంగా మారనుంది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విశాఖలో ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరగా, వెంటనే సానుకూల స్పందన లభించడం విశేషం. ఇప్పటివరకు దేశీయ విమానాలకే పరిమితమైన విశాఖ విమానాశ్రయ కార్యకలాపాలు, ఇకపై అంతర్జాతీయ స్థాయికి చేరుకోనున్నాయి. అందుకు అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తేవడం కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.రాబోయే రోజుల్లో అంతర్జాతీయ ప్రయాణికుల రాకపోకలతో పాటు కార్గో విమాన సేవలు కూడా విస్తరించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయి. ఐటీ రంగం, పర్యాటక రంగం అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. భోగాపురం విమానాశ్రయం కేవలం ఉత్తరాంధ్రకే కాకుండా ఒడిశా , ఛత్తీస్గఢ్ వంటి పొరుగున ఉన్న రాష్ట్రాల ప్రజలకు కూడా ఉపయోగపడనుంది. అంతేకాదు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు మరిన్ని విశాఖలో ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి, నగర అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

# తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు.. 42 ఎకరాల భూమి



**విజయవాడ, జనవరి 21, పెన్ పవర్:** హైదరాబాద్లోని అత్యంత ఖరీదైన కొండాపూర్ ప్రాంతంలో గల 42 ఎకరాల భూమి ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. సుమారు 4,000 కోట్ల రూపాయల విలువ చేసే ఈ భూమిపై తమకే అధికారం ఉందంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయడంతో ఈ వివాదం సరికొత్త మలుపు తిరిగింది. కర్నూలు కేంద్రంగా పనిచేసే బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ కు చెందిన ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేయడం సంచలనంగా మారింది.ఈ వివాదానికి మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే ఉన్నాయి. కర్నూలు జిల్లా కేంద్రంగా బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ రిజిస్టర్ అయింది. ఈ ట్రస్ట్‌కు కొండాపూర్‌లోని సర్వే నంబర్లు 105 నుంచి 108 వరకు సుమారు 42.03 ఎకరాల భూమి ఉంది. 2005లో అప్పటి ప్రభుత్వం జీఓ 2065 ద్వారా ఈ యూఎల్‌సీ మిగులు భూములను ట్రస్ట్‌కు క్రమబద్ధీకరించింది. బాలసాయిబాబా మరణం తర్వాత ట్రస్ట్ నిర్వహణ బాధ్యతలను ఏపీ దేవాదాయ శాఖ చేపట్టింది. కర్నూలు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారిని ఈ ట్రస్ట్‌కు అధికారిగా నియమించారు.ఈ వివాదంలో ప్రైవేటు సంస్థ అయిన భూపతి ఎస్టేట్స్ ప్రవేశించడంతో సమస్య సంక్లిష్టంగా మారింది. 2023లో తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికార్డులలో మార్పులు చేస్తూ, ట్రస్ట్ పేరుకు బదులుగా 'భూపతి ఎస్టేట్స్' పేరును చేర్చింది. బాలసాయిబాబా ట్రస్ట్ భూములను ఈ ప్రైవేటు సంస్థకు అప్పగించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. తమకు సమాచారం ఇవ్వకుండా, ఏపీ పరిధిలో ఉన్న ట్రస్ట్ భూములను తెలంగాణ ప్రభుత్వం ఎలా బదలాయిస్తుందని ఏపీ దేవాదాయ శాఖ ప్రశ్నిస్తోంది. ఈ క్రమబద్ధీకరణ చెల్లదని, తెలంగాణ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది.తమ్మనబోయిన సంతోష్ కుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిల్ పై విచారణ సందర్భంగా ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ కీలకమైన కౌంటర్ దాఖలు చేశారు. ఈ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ చట్టం కింద ఏపీలో రిజిస్టర్ అయింది. కాబట్టి దాని ఆస్తుల నిర్వహణ ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోకే వస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత ఆయా రాష్ట్రాల్లోని భూములు ఆ రాష్ట్రాలకే చెందుతాయన్న నియమం ఉన్నప్పటికీ, ఒక రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోని ట్రస్ట్ ఆస్తులను మరో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ఎలా కట్టబెడుతుందని ఏపీ ప్రశ్నిస్తోంది. ఈ భూములపై తెలంగాణకు ఎలాంటి పరిపాలనాపరమైన అధికారం లేదని ఏపీ తేల్చి చెప్పింది.తెలంగాణ ప్రభుత్వం ఈ భూములు తమ భౌగోళిక పరిధిలో ఉన్నాయని, స్థానిక రెవెన్యూ నిబంధనల ప్రకారమే మార్పులు జరిగాయని భావిస్తోంది. అయితే, ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్‌పై తెలంగాణ ప్రభుత్వం తన తదుపరి వాదనలను కోర్టులో వినిపించాల్సి ఉంది. గతంలో కొందరు పిటిషన్లు వేసి ఉపసంహరించుకోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తుండటంతో, ఈ వ్యవహారం మరింత ముదిరేలా కనిపిస్తోంది. 4,000 కోట్ల విలువైన భూమి కావడం, ఇందులో ఒక ఆధ్యాత్మిక ట్రస్ట్, ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థలు భాగస్వామ్యం కావడంతో ఈ కేసు తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ రేపుతోంది. హైకోర్టు ఇచ్చే తీర్పు రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తుల పంపకాల వివాదాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

# టీడీపీలో సెకండ్ జనరేషన్

**విజయవాడ, జనవరి 21, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ రాజకీయ ప్రయాణం ఇప్పుడు ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. ఈ మార్చితో పార్టీకి 44 సంవత్సరాలు పూర్తై 45వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. పార్టీ ఆవిర్భావ సమయంలో యువకులుగా రాజకీయాల్లోకి వచ్చిన చాలా మంది నేతలు ఇప్పుడు వయోభారంతో సీనియర్ స్థాయికి చేరుకున్నారు. అప్పట్లో అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలి టికెట్ తీసుకుని అసెంబ్లీలో అడుగుపెట్టిన యువ నాయకులే, నేడు పార్టీలో అత్యంత అనుభవజ్ఞులుగా గుర్తింపు పొందుతున్నారు. కాలం మారినట్లే, రాజకీయాల్లోనూ మార్పు అవసరమన్న ఆలోచనలు ఇప్పుడు ఆ సీనియర్లలో మొదలయ్యాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ అంతటా చూస్తే, టీడీపీలోని సీనియర్ నేతల నుంచి ఒకే రకమైన మాట వినిపిస్తోంది. తాము ఇక రాజకీయాల నుంచి తప్పుకోవాలని, యువతకు అవకాశం ఇవ్వాలని పలువురు బహిరంగంగానే చెబుతున్నారు. ఇది ఒకరిద్దరి అభిప్రాయం మాత్రమే కాకుండా, చాలా జిల్లాల్లో వినిపిస్తున్న స్వరం కావడం విశేషం. ఈ జాబితా ఎంత పెద్దదంటే, ఒక ప్రాంతీయ పార్టీలో ఇంతమంది నేతలు ఒకేసారి పక్కకు తప్పుకునే పరిస్థితి దేశ రాజకీయాల్లో అరుదేనని చర్చ సాగుతోంది.సాధారణంగా రాజకీయాల్లో వయస్సుతో సంబంధం లేదని, చివరి శ్వాస వరకూ కొనసాగుతామని చెప్పే నాయకులు ఎక్కువ. కానీ టీడీపీ సీనియర్లు మాత్రం భిన్నంగా ఆలోచిస్తున్నారని అంటున్నారు. దీనికి ప్రధాన కారణంగా రాబోయే ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలన్న పార్టీ వ్యూహం ఉందన్న ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా నారా లోకేష్ నాయకత్వం మరింత బలపడుతూ, ఆయన చుట్టూ కొత్త తరం నాయకుల బృందం తయారవుతుందని భావిస్తున్నారు. ఈ మార్పును దృష్టిలో పెట్టుకుని, ముందుగానే తాము తప్పుకుంటే మంచిదన్న ఆలోచన సీనియర్లలో ఏర్పడినట్టు చెబుతున్నారు.ఇదే సమయంలో మరో వ్యూహాత్మక ఆలోచన కూడా ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గతంలో చంద్రబాబు నాయుడు వద్ద తాము కీలక పాత్ర పోషించినట్లే, ఇప్పుడు తమ వారసులను లోకేష్ టీంలోకి చేర్చితే భవిష్యత్తులో కుటుంబ రాజకీ యాలకు భరోసా ఉంటుందన్న భావన కూడా ఈ నిర్ణయాల వెనుక ఉందని అంటున్నారు. "దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో వాలి" అన్న సామెత రాజకీయాల్లో ఉన్నవారికి మరింత వర్తిస్తుందన్న మాట వినిపిస్తోంది.ఇటీవల నర్సీపట్నం లో జరిగిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనకు 70 ఏళు వచ్చాయని, ఇక రాజకీయాలకు గుడ్‌బై చెప్పాలని వేదికపైనే ప్రకటించడం పెద్ద చర్చకు దారితీసింది. ఆయన కుమారుడు విజయ్ పాత్రుడుకు వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పించాలన్న ప్రయత్నం జరుగుతోందన్న ప్రచారం కూడా ఉంది.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి పడిపోయిన కోహ్లీ... నెంబర్ వన్ ఎవరంటే...!

- ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకులు విడుదల
- అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్న న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్
- భారత్‌తో సిరీస్‌లో మిచెల్ అద్భుత ప్రదర్శన
- మూడు వన్డేల సిరీస్‌లో 352 పరుగులతో సత్తా చాటిన కివీస్ ఆల్ రౌండర్
- మిచెల్ ఖాతాలో 845 పాయింట్లు, కోహ్లీ ఖాతాలో 795 పాయింట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ డారిల్ మిచెల్ అద్భుత ప్రదర్శనతో అతడిని వెనక్కి నెట్టి నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఈ మార్పు చోటుచేసుకుంది.

ఇటీవల భారత్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో డారిల్ మిచెల్ అసాధారణ ఫామ్‌తో చెలరేగాడు. ఈ సిరీస్‌లో ఏకంగా 352 పరుగులు సాధించాడు. ఇందులో రెండు శతకాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నిర్ణయాత్మక మూడో వన్డేలో మిచెల్ 137 పరుగులతో రాణించి జట్టుకు చారిత్రక సిరీస్ విజయాన్ని అందించాడు. ఇదే మ్యాచ్‌లో కోహ్లీ కూడా శతకం (124) బాదినప్పటికీ, మిచెల్ ఇన్నింగ్స్ ముందు అది సరిపోలేదు. సిరీస్ ఆసాంతం చూపిన ఈ నిలకడైన ప్రదర్శన అతడి ర్యాంకింగ్‌ను అమాంతం పెంచింది.

తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, డారిల్ మిచెల్ 845 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ 795 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. వీరి తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. గతేడాది నవంబర్‌లో కేవలం మూడు రోజులు మాత్రమే నెంబర్ 1 స్థానంలో ఉన్న మిచెల్, ఇప్పుడు మరోసారి ఆ ర్యాంకును దక్కించుకోవడం విశేషం.

# ఐపీఎల్ 2026 షెడ్యూల్‌పై ఎన్నికల ప్రభావం.. వేదికలపై ఫ్రాంచైజీల మల్లగుల్లాలు

- రాష్ట్రాల ఎన్నికల కారణంగా ఐపీఎల్ 2026 షెడ్యూల్ విడుదలలో జాప్యం
- ఎన్నికల తేదీలు ఖరారయ్యాకే షెడ్యూల్ ప్రకటిస్తామన్న బీసీసీఐ
- ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్ హోం గ్రౌండ్స్‌పై వీడని సందిగ్ధత
- వారం రోజుల్లో వేదికలు ఖరారు చేయాలని ఫ్రాంచైజీలకు ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ షెడ్యూల్ విడుదలలో జాప్యం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించే వరకు వేచి చూడాలని బీసీసీఐ నిర్ణయించింది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీలు తమ హోం గ్రౌండ్స్ విషయంలో ఇంకా స్పష్టత ఇవ్వకపోవడం కూడా ఈ ఆలస్యానికి మరో కారణంగా తెలుస్తోంది. అసోం, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల తేదీలు ఖరారైన తర్వాతే వాటికి ఇబ్బంది కలగకుండా ఐపీఎల్ షెడ్యూల్‌ను రూపొందించాలని బీసీసీఐ భావిస్తోంది. "ఎన్నికల తేదీల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నాం. అవి ఖరారయ్యాక, మ్యాచ్‌లకు, పోలింగ్‌కు అడ్డంకులు లేకుండా షెడ్యూల్ తయారు చేస్తాం" అని బీసీసీఐ వర్గాలు ఐఏఎన్ఎస్‌కు తెలిపాయి.

**ఆర్‌సీబీ, ఆర్ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై గందరగోళం**

మరోవైపు ఆర్‌సీబీ, ఆర్ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై నెలకొన్న గందరగోళం కూడా షెడ్యూల్‌పై ప్రభావం చూపుతోంది. గతేడాది ఐపీఎల్ 2025 విజయోత్సవాల సమయంలో చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించడంతో అక్కడ మ్యాచ్‌ల నిర్వహణను నిలిపివేశారు. ఇటీవల కొన్ని షరతులతో కూడిన అనుమతులు లభించినప్పటికీ, ఆర్‌సీబీ తమ హోం మ్యాచ్‌లన్నీ బెంగళూరులోనే ఆడుతుందా? లేక కొన్ని మ్యాచ్‌లను రాయ్‌పూర్‌కు తరలిస్తుందా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

ఇక, రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ (ఆర్‌సీఏ)లో నెలకొన్న పరిపాలనా సమస్యల కారణంగా జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం లభ్యతపై సందేహాలున్నాయి. ఈ క్రమంలో పుణే వంటి బ్యాకప్ వేదికను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐ ఇప్పటికే రాజస్థాన్ ఫ్రాంచైజీకి సూచించింది. ఈ రెండు ఫ్రాంచైజీలు తమ హోం వేదికలను వారం రోజుల్లో ఖరారు చేయాలని బీసీసీఐ ఆదేశించినట్లు సమాచారం. ఈ రెండు అంశాలు తేలిన తర్వాతే ఐపీఎల్-2026 పూర్తి షెడ్యూల్‌పై స్పష్టత రానుంది.

# అన్ని వరల్డ్ కప్‌లు ఆడాను.. ఇంట్లో కూర్చొని టోర్నీ చూడడం కొత్తగా అనిపిస్తుంది: రోహిత్ శర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా దిగ్గజ క్రికెటర్ రోహిత్ శర్మకు ఎవరికీ లేని ఒక ప్రత్యేక రికార్డ్ ఉంది. అదేంటో కాదు ఇప్పటివరకు జరిగిన అన్ని టీ20 వరల్డ్ కప్ టోర్నీలు హిట్ మ్యాన్ ఆడేశాడు. 2007లో తొలిసారి మొదలైన టీ20 వరల్డ్ కప్ లో రోహిత్ ప్లేయర్ గా ఉన్నాడు. తొలిసారి జరిగిన ఈ పోట్టి ప్రపంచ కప్ ను ఇండియా సొంతం చేసుకుంది. అప్పటి నుంచి వరుసగా రోహిత్ టీ20 వరల్డ్ కప్ మిస్ కాకుండా ఆడాడు. ఓవరాల్ గా జరిగిన 9 టీ20 వరల్డ్ కప్ హిట్ మ్యాన్ ఆడి ఈ ఫార్మాట్ లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు.

2026 టీ20 వరల్డ్ కప్ ఇండియాలోనే జరగనుంది. తొలిసారి రోహిత్ శర్మ లేకుండా ఇండియా టీ20 వరల్డ్ కప్ ఆడుతుంది. ఈ భావన తనకు చాలా కొత్తగా ఉందని హిట్ మ్యాన్ తెలిపాడు.. రోహిత్ శర్మ మాట్లాడుతూ.. " ఈ సారి జరగబోయే టీ20 వరల్డ్ కప్ ను మేము ఇంట్లో కూర్చొని చూడడం చాలా కొత్తగా అనిపిస్తుంది. ఈ టోర్నీ ప్రారంభమైన తర్వాత ప్రతి వరల్డ్ కప్ నేను ఆడాను. తొలిసారి జట్టులో లేకపోవడం చాలా భిన్నంగా అనిపిస్తుంది. జట్టు టీ20 మ్యాచ్ లు ఆడుతున్నప్పుడు నేను జట్టులో మిస్ అవుతున్నాననే ఫీలింగ్ ఉండదు. కానీ వరల్డ్ కప్ లాంటి టోర్నీలో లేకపోతే మిస్ అవుతున్నా అనే ఫీలింగ్ కలుగుతుంది. ఇది నాకు కొత్త అనుభూతి. వరల్డ్ కప్ కోసం అందరిలాగే నేను ఎదురు చూస్తున్నాను". అని జియో హాట్ స్టార్ తో రోహిత్ శర్మ తెలిపాడు. 2026 వరల్డ్ కప్ కు 18 రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. మరోసారి ఇండియా, పాకిస్థాన్ ఒకే గ్రూప్ లో ఉండడంతో ఫ్యాన్స్ కు ఫుల్ మీల్స్ పక్కా. అంచనాలకు తగ్గట్టుగా ఆడితే భారత జట్టు టైటిల్ నిలబెట్టుకోవచ్చు. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.



నిధి అగర్వాల్ చిక్ ప్రీ-డ్రేప్డ్ లుక్

# సాయిపల్లవి పై అమీర్ ఖాన్ ప్రత్యేక దృష్టి





డ్యాన్సర్ గా, కొరియోగ్రాఫర్ గా కెరీర్ ప్రారంభించిన సాయిపల్లవి ఇప్పుడు భారతదేశపు ఐకాన్ స్టార్ గా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తోంది. అద్భుత నటిగా, పాన్ ఇండియన్ స్టార్ గా సాయిపల్లవి నిరూపిస్తోంది. టాలీవుడ్ కోలీవుడ్ మాలీవుడ్ సహా హిందీ చిత్రసీమలో ఇప్పుడు సాయిపల్లవి ప్రతిభ గురించిన చర్చ సాగుతోంది. బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ అంతటి వాడే సాయిపల్లవిపై ప్రశంసలు కురిపించారంటే అర్థం చేసుకోవాలి. అంత పెద్ద స్థాయికి ఎదిగిన ప్రతిభావంతురాలు సాయిపల్లవిని చూసి దక్షిణాది గర్వించాల్సిన సమయం వచ్చింది. మొదటి సినిమా -ప్రేమమ్-తోనే నిరూపించిన సాయిపల్లవి నేడు మోస్ట్ వాంటెడ్ స్టార్లలో ఒకరిగా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తుంది. భారతీయ సినీపరిశ్రమల్లోని అగ్ర హీరోల సరసన సాయిపల్లవి నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా చిత్రాల్లో నటించే అవకాశం అందుకుంటోంది. అక్కడ రణబీర్ కపూర్ లాంటి పెద్ద హీరో సరసన రామాయణం లాంటి క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు అమీర్ ఖాన్ నిర్మాతగా, అతడి కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా రూపొందుతున్న -ఏక్ దిన్- అనే ప్రేమకథా చిత్రంలోను సాయిపల్లవి నటిస్తోంది. ఇది ఒక స్వచ్ఛమైన రొమాంటిక్ ఫిల్మ్. చాలా క్లాసిక్ రొమాన్స్ జానర్. ప్రేక్షకుడిగా నాకు భావోద్వేగాలతో కూడిన ప్రేమకథలంటే పిచ్చి. ఇది అచ్చం అలాంటి మ్యాజికల్ లవ్ స్టోరీ.. అని తెలిపారు. ఈ కథను మొదటిసారి విన్నప్పుడే తాను దానికి ఫిదా అయ్యానని, అందుకే తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్నానని తెలిపారు. ఈ సినిమాతో హిందీలో అరంగేట్రం చేస్తున్న సాయి పల్లవిని ఆమిర్ ఆకాశానికెత్తారు. మేం సాయి పల్లవిని ఎంపిక చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నాము. తను అద్భుతమైన నటి.. ఈ సినిమాలో తన నటనతో ప్రాణం పోసింది! అని కొనియాడారు. తన కుమారుడు జునైద్ గురించి మాట్లాడుతూ.. జునైద్ కూడా చాలా బాగా నటించాడు. అతను నా కొడుకు కాబట్టి నేను ఎక్కువగా మాట్లాడకూడదు.. కానీ ఇద్దరూ కలిసి తెరపై మ్యాజిక్ చేశారు! అని చెప్పారు. -ఏక్ దిన్- చిత్రం 2016 నాటి పాపులర్ థాయ్ చిత్రం -వన్ డే-కి అధికారిక రీమేక్ అని సమాచారం. ఈ సినిమా 1 మే 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. టీజర్‌లో చూపించినట్లుగా జపాన్ వంటి మంచు ప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. జునైద్ - సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఒక ఫీల్ గుడ్ అనుభూతిని ఇస్తుందని టీజర్ స్పష్టం చేస్తోంది.



రాయల్ బ్లూ మ్యాక్సీ డ్రెస్‌లో అషు రెడ్డి తాజా ఫోటో

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D. No. 41-1/5-1, Srinivasa Tower, Flat No. S2, Gowthami Nagar, Krishnalanka, Vijayawada, NTR Dist. editor GANTYADA APPARAO. PRGI Registration No. " APTEL/25/A4561" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965